


# కరపత్రం

SINCE 2014

సోమవారం సెప్టెంబర్ 8 2025 | సంపుటి :0 | సంచిక :322 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

### అన్ని శాఖల సమన్వయంతో

### విజయవంతంగా నిమజ్జనోత్సవం:

## సీపీ సీవీ ఆనంద్




అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## నిండుకుండలా

### నాగార్జునసాగర్ జలాశయం..

### 14 గేట్లు ఎత్తి నీటి విడుదల




# ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవం..

హైదరాబాద్: గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పోలీసు శాఖపై ప్రశంసలు కురిపించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పని చేశారన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

మరోవైపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలను పోలీసులు సడలించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ రాకపోకలను పునరుద్ధరించారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, లిబర్టీ, బషీర్‌బాగ్, అసెంబ్లీ, లక్డీకాపూల్ మార్గాల్లో రాకపోకలను పునరుద్ధరించారు. రహదారులపై పేరుకుపోయిన చెత్తను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు.








## చంద్రగ్రహణం..

### తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత




చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు.

### వాహనం ఢీకొని పదేళ్ల బాలుడు మృతి..

### ఆందోళనతో రహదారిపై ట్రాఫిక్ జామ్



గజ్వేల్: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లిలో విషాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొని పదేళ్ల బాలుడు మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లిదండ్రులు, స్థానికులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో గజ్వేల్-చేగుంట రహదారిపై వాహనాలు భారీగా నిలిచాయి.

# చర్లపల్లి డ్రగ్స్ కేసు..

### కార్మికుడిగా సంస్థలో చేరిన ముంబయి పోలీసు

హైదరాబాద్: చర్లపల్లి డ్రగ్స్ కేసులో కీలక అంశాలు వెలుగు చూస్తున్నాయి. వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై ఆకస్మిక దాడులు చేయగా.. డ్రగ్స్ తయారీ యూనిట్ బయటపడిన విషయం తెలిసిందే. ఈ సంస్థ యాజమాని గతంలోనూ పోలీసులకు పట్టుబడినట్లు దర్యాప్తులో తేలింది. తన పలుకుబడితో డ్రగ్స్ కేసులో అరెస్టు కాకుండా చూసుకున్నాడు. ముంబయిలో డ్రగ్స్ సరఫరా చేస్తోన్న బంగ్లాదేశీ మహిళను అరెస్టు చేసి.. కేసు దర్యాప్తు చేస్తుండగా ఈ ల్యాబొరేటరీలో డ్రగ్స్ తయారీ యూనిట్ విషయం బయటపడింది.

పేజి 2లో ▶



## సంపూర్ణ చంద్రగ్రహణం:

### యాదాద్రిలోని పలు ఆలయాల మూసివేత

యాదగిరిగుట్ట: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఆలయాలు మూసివేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వయంభూ పంచ నారసింహుల దేవాలయంతో పాటు, అనుబంధ శివాలయం, పాతగుట్ట శ్రీలక్ష్మీ నారసింహ స్వామి ఆలయాలను మూసివేశారు. సోమవారం ఉదయం 3.30 గంటలకు ప్రధాన ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ చేయనున్నారు. నిత్య కైంకర్యాల అనంతరం భక్తులను యథావిధిగా అనుమతించనున్నారు. గ్రహణం నేడు(ఆదివారం) రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 1.26 గంటలకు ముగియనుందని ఆలయ అర్చకులు తెలిపారు.



## ‘ట్రిపుల్ ఆర్’ అలైన్‌మెంట్

### మారాలంటే ప్రభుత్వమే మారాలేమో

సంస్థాన్ నారాయణపురం: “రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర బాగం) రైతులు తొక్కని గడపలేదు. దిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదు.



ఓ కంపెనీ కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారు. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలి. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో” అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు. పేజి 2లో ▶

### భాజపాను నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుంది: కూనంనేని




## కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు..

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వస్తున్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు.




కామారెడ్డి: జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## రేవంత్ దెబ్బకు రెండు పిట్టలు

'ఆయనొక అపర చాణక్యుడు %- రాజకీయ గండర గండడు! పాచిక విసిరాడంటే రాజకీయ ప్రత్యర్థులు చిత్తు కావాల్సిందే'... తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఆయన మద్దతుదారులు తగిలించిన భుజకీర్తులు ఇవి. కాలం కలిసి వచ్చినంత వరకు ఆయన అలాగే వెలుగొందారు. 2023 ఎన్నికల తర్వాత ఆయన జాతకం తిరగబడింది. ఒకప్పుడు తన ఎత్తుగడలకు చిత్తయిన రాజకీయ ప్రత్యర్థులే ఇప్పుడు ఆయనపై పైచేయి సాధిస్తున్నారు. ఒకవైపు ఇంటిపోరు, మరో వైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూకుడుతో కేసీఆర్ పరిస్థితి తలకిందులవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జుట్టు దొరకపుచ్చుకొని ఒక ఆట ఆడుకున్న కేసీఆర్... ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి ఎత్తుగడలకు చిత్తు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి, అవకతవకలు జరిగాయని చాలాకాలంగా ఆరోపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవకాశం కోసం ఎదురుచూశారు. పీసీ ఘోష్ నివేదిక తదనంతర పరిణామాలతో కేసీఆర్‌కు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా కాళేశ్వరంపై సీబీఐతో విచారణ చేయిస్తామని శాసనసభలో ప్రకటించి కేంద్రానికి విజ్ఞప్తి పంపటం ద్వారా ఇటు భారత రాష్ట్ర సమితిని, అటు భారతీయ జనతా పార్టీని రేవంత్‌రెడ్డి ఒకేసారి ఇరకాటంలోకి నెట్టారు. తన చేతికి మట్టి అంటకుండా సీబీఐ భుజాలపై తుపాకీ పెట్టి కేసీఆర్‌ను దెబ్బతీసే ఎత్తుగడను ఆయన ఎంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా అవినీతి జరిగిందని చెప్పించి... కేసీఆర్‌పై చర్యలు తీసుకొని ఉంటే కక్ష సాధింపునకు పాల్పడ్డారన్న అపవాదు వచ్చి ఉండేది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉండేది. దీంతో నిజాన్ని నిగ్గు తేల్చే బాధ్యతను సీబీఐకి బదలాయించారు. ఈ చర్యవల్ల ఒక రకంగా బీజేపీ కూడా ఇరకాటంలో చిక్కుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసీఆర్ అండ్ కోకు క్లీన్ చిట్ ఇస్తే... బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనని నిందించే అవకాశం రేవంత్‌రెడ్డికి దక్కుతుంది. అలా కాకుండా కేసీఆర్ అండ్ కోను సీబీఐ దోషులుగా నిర్ధారిస్తే తాను కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డానన్న అపవాదు నుంచి తప్పించుకోవచ్చు. ఒకవేళ సీబీఐ విచారణకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తే ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని నిందించవచ్చు. రాజకీయాల్లో తనకు లోతు తెలియదని అనుకోవద్దని వివిధ సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానిస్తూ రావడం ఈ సందర్భంగా గమనార్హం. ఫార్ములా వన్ కారు రేసు వ్యవహారం, ఫోన్ టాపింగ్ ఉదంతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తుపై ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్నట్టుగా ఉంది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం లడ్డూలా రేవంత్‌రెడ్డి చేతికి అందింది. అందివచ్చిన ఈ అవకాశాన్ని దొరకపుచ్చుకున్న ముఖ్యమంత్రి తనలోని రాజకీయ చాతుర్యాన్ని ప్రదర్శించారు. చాతుర్యం అని ఎందుకు అనవలసి వచ్చిందంటే, కాళేశ్వరం వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలతో మాత్రమే దర్యాప్తు జరిపిస్తారని బీఆర్ఎస్ ముఖ్యులు భావించారు. వారి అంచనాలకు భిన్నంగా కేసును సీబీఐకి అప్పగించడంతో వారు కంగుతిన్నారు. అందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచుగా విమర్శించే సీబీఐని ఎంచుకోవడం ద్వారా రేవంత్‌రెడ్డి పార్టీ అధిష్ఠానాన్ని కూడా ధిక్కరిస్తున్నారని విమర్శలు చేశారు.పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి తదుపరి చర్యలు తీసుకుంటారని భావించి, దాని ఆధారంగా చర్యలు తీసుకోకుండా నిలువరించాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులు ఎలా ఉన్నా తన లక్ష్యం దెబ్బతినకూడదని భావించి... ఎన్‌డీఎస్‌ఏ వంటి సంస్థల నివేదికల ఆధారంగా సీబీఐ చేత విచారణ జరిపించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ విషయంలో కూడా బీఆర్ఎస్ నేతల అంచనాలకు భిన్నంగా ఆయన వ్యవహరించారు. హైకోర్టు కూడా సీబీఐ విచారణను అడ్డుకోజాలమని ప్రకటించింది. దీంతో నీళ్లు ఇచ్చిన మహానేతపై నిప్పులు కురిపిస్తారా అంటూ కేసీఆర్ తన సొంత మీడియాలో కథనాలు వండి వార్చారు. రాష్ట్రాన్ని సాధించిన మనిషిపై సీబీఐ విచారణ జరిపించడం అన్యాయమని విమర్శలు చేశారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా మహా కుట్ర జరిగిందని, రేవంత్‌రెడ్డి-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు-ప్రధాని నరేంద్ర మోదీ కలసి కుట్ర పన్నారని నిందించడం మొదలుపెట్టారు. ఇంకా నయం, చైనాలో ఇటీవల సమావేశమైన జిన్ పింగ్-పుతిన్-మోదీ కలసి కుట్ర చేశారని ఆరోపించడం లేదంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### ప్రతిసారీ బాబు బూచీ...

తెలంగాణ ఏర్పడి పదకొండు సంవత్సరాలు దాటినా, ఇప్పటికీ రాజకీయంగా ఇబ్బంది ఎదురైన ప్రతిసారీ చంద్రబాబును బూచిగా చూపించడం భారత రాష్ట్ర సమితికి అలవాటే. ఇప్పుడు కూడా కేసీఆర్‌పై సీబీఐ విచారణ జరిగితే అందుకు చంద్రబాబు కారణమని నిందించడం మొదలు పెట్టారు. తెలంగాణ సెంటిమెంటు పూర్తిగా ఆవిరైతే కేసీఆర్‌కు అజెండా ఉండదు. కనుక రాజకీయ వ్యూహంలో భాగంగా చంద్రబాబును ముడిసరుకుగా వాడుకోవడాన్ని ఆక్షేపించాల్సింది లేదు. అయితే, సీబీఐ విచారణ పర్యవసానాలు తెలంగాణ రాజకీయాలపై ఎలా ఉండబోతున్నాయన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. మూడేళ్ల తర్వాత జరగబోయే సాధారణ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ఉనికిలో ఉండకూడదని రేవంత్‌రెడ్డి బరాబర్ కోరుకుంటున్నారు. కాంగ్రెస్-బీజేపీ మధ్యనే ఎన్నికల పోరు కేంద్రీకృతం కావాలని, మూడో పార్టీ రంగంలో ఉండకూడదు అన్నది రేవంత్‌రెడ్డి అభిమతం. అదే సమయంలో బీజేపీ కూడా భారత రాష్ట్ర సమితి ఉనికిలో ఉండకూడదనే భావిస్తోంది. బీజేపీ అగ్రనేతలు ప్రాంతీయ పార్టీల మనుగడకు వ్యతిరేకమన్న అభిప్రాయం ఎప్పటి నుంచో ఉంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో తన కుమార్తె కవిత తీహార్ జైల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానని కేసీఆర్ ప్రతిపాదనలు పంపారు. ఈ విషయాన్ని కొంత కాలం క్రితం కవిత కూడా ధ్రువీకరించారు. విలీనం కాకపోయినా పొత్తు పెట్టుకుందామని బీఆర్ఎస్ నేతలు ప్రతిపాదించగా, పొత్తుతో ఆ పార్టీకి ప్రాణం పోయడం ఇష్టం లేని బీజేపీ అగ్రనేతలు అందుకు కూడా తిరస్కరించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జుట్టును కేంద్ర ప్రభుత్వం చేతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందించారు. వచ్చే ఎన్నికల నాటికి సీబీఐ విచారణ పూర్తవుతుందో లేదో తెలియదు. అయితే, కేసీఆర్ అండ్ కో పరిస్థితి దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షుగా ఉంటుంది. కేసీఆర్‌ను దోషిగా నిర్ధారించి తదుపరి చర్యలు తీసుకుంటే బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుందని, రాజకీయంగా ఇది తమకు ప్రయోజనకరం అని భావిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలు ఆ దిశగానే ఉండవచ్చు. అంత దూరం వెళ్లడం ఇష్టం లేకపోతే బీఆర్ఎస్‌ను తమ పార్టీలో విలీనం చేయాలని బీజేపీ ప్రతిపాదించవచ్చు. లేదా పొత్తుపెట్టుకొని తాము పెద్దన్న పాత్ర పోషించవచ్చు. ప్రస్తుతం బీఆర్ఎస్ నిస్సహాయ స్థితిలో ఉందని చెప్పవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒంటి కాలిపై లేచినట్టుగా కేంద్ర ప్రభుత్వంపై కాలు దువ్వలేరు.ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుత పరిస్థితి అందరికీ తెలిసిందే. లిక్కర్ కుంభకోణంలో అరెస్టయి జైలుకు వెళ్లక ముందు కేజ్రీవాల్ జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. కాంగ్రెస్ పార్టీకి తానే ప్రత్యామ్నాయం అనేదాకా ఆయన ఆలోచనలు సాగాయి.

## 'ట్రిపుల్ ఆర్' అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.
తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు. అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసానిచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలే తన బలం.. బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధమన్నారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను.. అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.
"నేను లాలూచీపడి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోను. నాకు మా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కొట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయను. భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది.. అది విడదీయలేనిది. భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు. వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తా. మీకు న్యాయం జరిగేంత వరకు శాసనసభ్యుడిగా మీతో పాటు కలిసి పోరాడుతా" అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భాజపాను నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుంది: కూనంనేని

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: భాజపా-భారత రాష్ట్ర సమితికి మధ్య అవగాహన ఒప్పందం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భారాస ఎవరికి ఓటు వేస్తుందో చెప్పాలన్నారు. భాజపాని నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలి ప్రభుత్వానికి సూచించారు.
ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని, వారి కుటుంబాలను భాజపా చీల్చుతుందని సీపీఐ సీనియర్ నేత నారాయణ విమర్శించారు. "జమ్ముకశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్రలోనూ కుటుంబాలను చీల్చింది. లిక్కర్ కేసు అంటూ కవితను జైలుకు పంపించారు. చివరకు కవిత సొంత పార్టీ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వలేదంటే భాజపా-భారత రాష్ట్ర సమితి మధ్య ఒప్పందం ఉన్నట్లేనని భావించాలి"అని అన్నారు.

# చర్లపల్లి డ్రగ్స్ కేసు..

## కార్మికుడిగా సంస్థలో చేరిన ముంబయి పోలీసు

మొదటి పేజీ తరువాయి
ఈ నేపథ్యంలో ముంబయి నార్కోటిక్ పోలీసులు వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై నిఘాపెట్టారు. ముంబయి పోలీసుల్లో ఒకరు కార్మికుడిగా ల్యాబొరేటరీస్‌లో చేరారు. నెల రోజులపాటు ప్లాన్ చేసి వివరాలను పక్కాగా సేకరించారు. అనంతరం శనివారం పోలీసులు దాడి చేసి రూ.కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎండీ డ్రగ్స్ తయారీకి వినియోగించే 35,500 లీటర్ల ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. 5.79కిలోల మెఫిడ్రోన్, 950 కిలోల పొడి పదార్థం, మిథైలెనెడియాక్సీ మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## హైదరాబాద్ లో 2 లక్షల 68 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తి... ఖైరతాబాద్, కూకట్ పల్లిలోనే అత్యధికం..



ఎల్బీ నగర్ జోన్: 37,800 విగ్రహాలు
చార్మినార్ జోన్: 23,453 విగ్రహాలు
ఖైరతాబాద్ జోన్: 63,468 విగ్రహాలు
శేరిలింగంపల్లి జోన్: 42,899 విగ్రహాలు
కూకట్‌పల్లి జోన్: 62,623 విగ్రహాలు
సికింద్రాబాద్ జోన్: 38,512 విగ్రహాలు
ఖైరతాబాద్, కూకట్ పల్లి జోన్లలో అత్యధిక నిమజ్జనాలు
హుస్సేన్ సాగర్ తో పాటు నగర వ్యాప్తంగా 20 చెరువుల్లో నిమజ్జన ఏర్పాట్లు చేసిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్ లో 2 లక్షల 68 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తి... ఖైరతాబాద్, కూకట్ పల్లిలోనే అత్యధికం..
హైదరాబాద్ లో గణేష్ నిమజ్జనం వైభవంగా సాగింది. శనివారం ( సెప్టెంబర్ 6 ) ఉదయం ప్రారంభమైన గణేష్ శోభాయాత్ర ఆదివారం ( సెప్టెంబర్ 7 ) మధ్యాహ్నం వరకు 40 గంటల పాటు సాగింది. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 68 వేల 755 విగ్రహాలకు నిమజ్జనం పూర్తయినట్లు సమాచారం. ఒకటిన్నర అడుగుల నుండి 3 అడుగుల వరకు ఉన్న 95 వేల 782 విగ్రహాలకు నిమజ్జనం పూర్తయినట్లు తెలుస్తోంది.3 అడుగుల కంటే ఎత్తున్న ఒక లక్ష 72 వేల 973 విగ్రహాల నిమజ్జనం అయినట్లు సమాచారం.ఖైరతాబాద్, కూకట్ పల్లి జోన్ లలోనే అత్యధిక విగ్రహాలు నిమజ్జనం అయినట్లు తెలుస్తోంది.
పోలీసులు రెండు రోజులు నిద్ర లేకుండా 40 గంటల బందోబస్తు చేశారని.. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యుల సమన్వయంతో అనుకున్న టైమ్ కంటే ముందే నిమజ్జనం పూర్తి చేశామని తెలిపారు సీపీ సీవీ ఆనంద్. పదిరోజులుగా గణేష్ మండపం నిర్వాహకులను ఒప్పించి ఈసారి ముందుగానే వినాయకులను తీయించామని అన్నారు. అందులో భాగంగా ముందు సౌత్ జోన్ విగ్రహాలు తీయించినట్లు చెప్పారు. అక్కడ సెన్సిటివ్ ప్రాంతాలు ఉన్నందున ముందుగా నిమజ్జనం జరిపించినట్లు చెప్పారు.
ఆ తర్వాత మిగతా ప్రాంతాల విగ్రహాలను తీయించి నిమజ్జనం చేయించామని తెలిపారు. ఈసారి విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉందని.. 40 ఫీట్ల కన్నా ఎత్తు ఉన్న విగ్రహాలు ఈసారి పెరిగాయని తెలిపారు. దీంతో శోభాయాత్ర ఆలస్యం అయినట్లు తెలిపారు. శనివారం రాత్రి శోభాయాత్రలో చిన్న చిన్న గొడవలు జరిగగా.. 5 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసినందుకు పోలీసులకు అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఒక ప్రణాళిక బద్ధంగా నిమజ్జన శోభాయాత్ర జరిగిందని ఈ సందర్భంగా సీపీ ఆనందర్ చెప్పారు.

## అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిమజ్జనోత్సవం: సీపీ సీవీ ఆనంద్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 40 అడుగుల కంటే ఎత్తు ఉన్న విగ్రహాలు ఈసారి పెరిగాయన్నారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి సమన్వయంతో అనుకున్న సమయం కంటే ముందే బడా గణేశుడి నిమజ్జనం పూర్తయిందని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో సీపీ మాట్లాడారు.
శోభాయాత్రలో జరిగిన గొడవలపై 5 కేసులు నమోదు చేశామని.. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన 1,070 మందిని పట్టుకున్నామన్నారు. నిమజ్జనంలో సాంకేతికతను ఉపయోగించామని చెప్పారు. 9 డ్రోన్లు వాడినట్లు తెలిపారు. 25 హైరైజ్ భవనాలపై కెమెరాలు పెట్టి మానిటరింగ్ చేశామని సీపీ వివరించారు. సీఎం ఆకస్మిక తనిఖీ చేయడం మంచిదేనని.. దీని వల్ల ఎలాంటి సమస్య రాలేదన్నారు.

# నిండుకుండలా

## నాగార్జునసాగర్ జలాశయం..

మొదటి పేజీ తరువాయి
నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మరోసారి తెరిచారు. 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,67,702 క్యూసెక్కులు వస్తుండగా, అంతే మొత్తంలో ఔట్‌ఫ్లోగా వదులుతున్నారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,454 క్యూసెక్కులు, పవర్‌హౌస్‌కు 33,942 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.80 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 311.44 టీఎంసీలుగా నమోదైంది.

# చంద్రగ్రహణం..

## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



మొదటి పేజీ తరువాయి
తిరుమల: చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఇవాళ మధ్యాహ్నం 2 గంటల వరకు 27,525 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత నిర్వహించే ఏకాంత సేవను మధ్యాహ్నం 3 గంటలకే పూర్తి చేశారు.
చంద్ర గ్రహణం.. ఏ రాశివారిపై ఎలాంటి ప్రభావం?
భూవరాహస్వామి ఆలయంతో పాటు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను సైతం మూసివేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 50 వేల పులిహోర, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేశాక 3 గంటలకు సుప్రభాతంతో దర్శనాలు ప్రారంభిస్తామని, అప్పటి నుంచే సర్వదర్శనం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతిస్తామని తితిదే అధికారులు తెలిపారు.
చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం మల్లన్న, ఒంటిమిట్ట కోదండరామస్వామి, భద్రాచలం సీతారామచంద్రస్వామి, సింహాచలం అప్పన్న, బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయం సహా తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలన్ని మూసివేశారు.

## కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు..

మొదటి పేజీ తరువాయి
ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

### బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారు..

ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్ సభకు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైన ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.

### బండి సంజయ్‌కు సవాల్..

బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తాము పూజలు చేస్తాం, గుళ్లకు వెళ్తాం.. కానీ దేవుళ్ల పేరిట ఓట్లు అడగమని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని సెక్యూరిటీ కోసం తిరుగుతున్నానని అంటున్న బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అంటూ సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.

### కవిత లిక్కర్ రాణి..

తాము ప్రకటించిన బీసీ బిల్లుకు(చట్టంగా చేయాలనుకుంటున్న) చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు. మరోవైపు జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు.పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు. కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్లమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.

# పెన్షన్ దారుల మహా గర్జనకు పిలుపునిచ్చిన మంద కృష్ణ మాదిగ

**షాపూర్, కుత్బుల్లాపూర్ కరపత్రం ప్రతినిధి**

చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ చేస్తూ షాపూర్ నగర్‌లోని ఎం.జె. గార్డెన్స్‌లో చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉత్సాహపూర్వకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 నెలలు గడిచినా ఒక్క రూపాయి పెంచకపోవడం ప్రజలను ద్రోహం చేసినట్టే” అన్నారు. పెన్షన్ దారులను మోసం చేయడంలో కేవలం ప్రభుత్వం మాత్రమే కాక, ప్రతిపక్ష పార్టీలూ మౌనం వహించడం పెద్ద తప్పిదమని మండిపడ్డారు.“ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టిన నాయకుడు, ప్రతిపక్ష నేత కేసీఆర్ గడీలలో పుట్టిన



నాయకుడు – అందుకే పేదల కోసం ఎవ్వరూ నిలబడడం లేదు. కానీ నేను గుడిసెలో పుట్టిన బిడ్డను, అందుకే పెన్షన్ దారుల కోసం చివరి వరకు పోరాటం చేస్తాను” అని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. వికలాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతో సహా ఇతర చేయూత పెన్షన్లు రూ.4,000కి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే అక్టోబర్ నెలలో హైదరాబాద్‌లో చేయూత పెన్షన్ దారుల మహా గర్జన నిర్వహిస్తున్నట్లు ప్రకటించి, ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నలుమూలల నుండి పెన్షన్ దారులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ, కళామండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్ మాదిగ, జాతీయ నాయకుడు కేశాపగా రాంచందర్ మాదిగ, జిల్లా కో-ఇంచార్జ్ ముంద్రాతి అరుణ్ మాదిగ, సీనియర్ నాయకులు సిల్వేరు శ్రీనివాస్ మాదిగ, రసమల్ల యాదగిరి, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, మహిళ అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోమి, వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్, ఎం.జె.ఎఫ్ నాయకులు డప్పు రామస్వామి, వెంకటస్వామి, రమేష్ బాబు, బాలాజీ, వెంకట్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు సెప్టెంబరు 07 కరపత్రం ప్రతినిధి**

మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ SSC 2002, 2003 బ్యాచ్ కి చెందిన కొండపురం వాస్తవ్యులు గడ్డం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తోటి మిత్రులు గడ్డ మహేష్ కుటుంబానికి 45వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. కుటుంబానికి అన్ని విధాలుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## విద్యుత్ అధికార, సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలి : కాసాల

**చండూరు సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**



చండూరు మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన జెట్టి మహేందర్ యొక్క వ్యవసాయ పొలంలో సంవత్సర కాలంగా చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని, ఈ విషయమై సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. కస్తాల గ్రామంలోని సంబంధిత రైతు యొక్క వ్యవసాయ పొలాన్ని శనివారం ఆయన సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. విద్యుత్ తీగలు కిందికి వేలాడటం మూలంగా ప్రమాదం పొంచి ఉందని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. లేనియెడల చండూరు మండల సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి వచ్చి ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

## కొంపల్లి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**

ఆదివారం ఉదయం 08:40 గంటల సమయంలో కొంపల్లి ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రజయ్ అపార్ట్మెంట్స్ నివాసి జానా శ్రీను అనే వ్యక్తి NH-44 రహదారిని రత్నదీప్ ఎదురుగా దాటుతుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం, కొంపల్లి నుండి సుచిత్ర వైపు వేగంగా వస్తున్న RTC బస్సు (నంబర్: TG 35Z 0043) డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో, రహదారి దాటుతున్న జానా శ్రీను ను బస్సు ఢీకొని, ఎడమ వైపు టైరు అతని మీదుగా పోయింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే జానా శ్రీను మరణించినట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు విషాదంలో మునిగారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజల అభ్యర్థనలకు స్పందనగా పార్కుల అభివృద్ధి కొనసాగుతుంది - ఎమ్మెల్యే వివేకానంద్



**జీడిమెట్ల డివిజన్ 132కి సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**

చెందిన శ్రీనివాస్ నగర్ ఫేజ్-3 సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని, తమ కాలనీలోని పార్క్‌కు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, “అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇప్పటివరకు జిహెచ్ఎంసి పరిధిలో అనేక పార్కులను అభివృద్ధి చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పార్కులను కూడా అధునాతన సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సుధాకర్, మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కంకణబద్ధం: ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**

127వ డివిజన్ రంగారెడ్డి నగర్ గిరినగర్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, తమ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులను మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వినియోగించి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్, సంక్షేమ సంఘం నాయకులు ఉదయ్ గంజి, జనార్ధన్, మోహన్, అంజి, యశ్వంత్, వసంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి అఖిల భారత జైల్ డ్యూటీ మీట్ - 2025

**– తెలంగాణ రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 07 కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ జైలు మరియు సవరణాశాఖ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్ %-% 2025 ఈ నెల సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైదరాబాదులోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరగనుంది. దేశంలోని 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1,300 మందికి పైగా జైలు సిబ్బంది (ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. వీటిలో ప్రథమ చికిత్స, వెల్ఫేర్ పథకాలు, క్విజ్, కంప్యూటర్ నైపుణ్యం వంటి వృత్తి సంబంధిత పోటీలు, అలాగే అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, కరాటే, క్రావ్ మాగా, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉంటాయి. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రెండవసారి ఆతిథ్యం ఇస్తోంది. 2015లో తొలిసారి




నిర్వహించగా, 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 6వ జైలు డ్యూటీ మీట్‌లో తెలంగాణ రాష్ట్రం ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. ఈసారి తొలిసారిగా ఆల్ ఇండియా టెక్నో ఎక్స్‌పో మరియు జైలు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

సన్నాహక కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ జైలు సవరణాశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్ తెలంగాణ కాంటిజెంట్ జట్టు సభ్యులైన 84 మందికి క్రీడా కిట్లను పంపిణీ చేసి, జాతీయ స్థాయిలో క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శాఖ, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ మరియు కేంద్ర



హోంమంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

9వ తేదీన మంగళవారం ఉదయం 9:30 గంటలకు హిమాయత్ సాగర్ లోని పోలీస్ అకాడమిలో రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జైలు డ్యూటీ మీట్ ను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.రామక్రిష్ణారావు ఐఏఎస్, రాష్ట్ర హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా ఐపిఎస్, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపిఎస్, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## వైభవంగా గణనాథుడి నిమజ్జనం - భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక ఉత్సవాలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**





కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సంజీవ్ గాంధీ నగర్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి పరవశంలో ముగిశాయి. పదిరోజుల పాటు ప్రతిరోజూ పూజలు, అర్చనలు, హోమాలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించగా, ఆదివారం అన్నప్రసాద వితరణతో కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా సాగాయి. నిమజ్జనం రోజున భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. లడ్డూ వేలంపాటలో జివిఎస్ భరత్ అత్యధికంగా ?1.60 లక్షలకు లడ్డూను దక్కించుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు మందాటి నవీన్ కుమార్, సభ్యులు ఆదిత్య, సంతోష్ రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణరెడ్డి, రమేష్, సునీల్, వినయ్ వర్ధన్ తదితరులు పర్యవేక్షణ బాధ్యతలు స్వీకరించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి సూరారం సిఐ సురేష్ కృష్ణ, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమాజంలో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించే ఉత్సవాలుగా ఈ వినాయక నవరాత్రులను నిర్వహించామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇలాంటివి మళ్లీ మళ్లీ ప్రజలు ఆనందించేలా నిర్వహించాలని స్థానికులు ఆకాంక్షించారు.

## సంజీవ్ గాంధీ నగర్ లో వైభవం గణనాథుడి శోభాయాత్ర



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 129వ డివిజన్ సంజీవ్ గాంధీనగర్‌లో సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అర్చనలు, భక్తి కార్యక్రమాలతో అలరించిన గణనాథుడికి శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తులు “గణపతి బప్పా మోరియా %-% మళ్లీ త్వరగా రావయ్య” అంటూ నినాదాలు చేస్తూ, వినాయకుని నామస్మరణతో శోభాయాత్రను నిర్వహించారు. స్వచ్ఛత కార్యక్రమంలోనూ పెద్ద ఎత్తున పాల్గొని భక్తి, బాధ్యతలను ప్రతిబింబించారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లడ్డు పాటలో ఎంఎస్ఆర్ ఆంజనేయులు ?2.5 లక్షలకు లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇలాంటి పవిత్ర సందర్భంలో గణనాథుడి లడ్డును పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి కరుణ ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెష్పాల్, మధుమోహన్, ఎరుకల శ్రీను, సాయి శాండీ, విప్లవ్ కుమార్, యాదగిరి, సాయికిరణ్ తదితరులు పాల్గొని ఉత్సవ విజయానికి కృషి చేశారు. మొత్తం మీద, సంజీవ్ గాంధీనగర్ గణనాథుడి వీడ్కోలు వేడుక ఆధ్యాత్మికత, భక్తిశ్రద్ధలతో నిండిపోయింది.

## కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానాల వర్షం - కుత్బుల్లాపూర్ లో నేతల సందడి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 కరపత్రం ప్రతినిధి**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు నింపేలా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు ఆదివారం పెద్ద ఎత్తున కలుసుకున్నారు. ఆయన నివాసం వద్దతో పాటు శ్రీ చిత్తరమ్మ దేవాలయం ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో స్థానిక నేతలు ప్రత్యేక ఆహ్వాన పత్రాలను అందజేసి, పార్టీ భవిష్యత్తు కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. కూన శ్రీశైలం గౌడ్ అందించిన ఆహ్వానాలను స్వీకరించి, తన అనుభవాన్ని ఉపయోగించి పార్టీకి, ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం గౌడ్ సీనియర్ నాయకత్వం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తుందని అన్నారు. ఆయన మార్గదర్శకత్వం వల్ల కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం పెరుగుతోంది” అని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గౌడ్ కి ఘన స్వాగతం పలికారు.

## మారుతి కాలనీ అధ్యక్షుడిగా శ్యామల బిక్షపతి వంశరాజ్-.



**గెలుపుపొందిన భిక్షపతి సత్కరించిన నాగిళ్ల బాల్ రెడ్డి కాప్రా చెర్లపల్లి ప్రతినిధి సెప్టంబర్ 7 కరపత్రం ప్రతినిధి**

మారుతి కాలనీ అధ్యక్షుడిగా శ్యామల బిక్షపతి వంశరాజ్–నాగిళ్ల .భారీ మెజార్టీతో గెలుపుపొందిన భిక్షపతి ని కలసి శాలువతో సత్కరించిన మేడ్చల్ మల్కాజగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి చర్లపల్లి డివిజన్ మారుతి కాలనీ (చక్రిపురం) అధ్యక్షుడిగా ఆదివారం జరిగిన ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన శ్యామల బిక్షపతి ఆధ్వర్యంలో మారుతి కాలనీ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేసిన – నాగిళ్ల ఈ కార్యక్రమంలో. మైలారం బాల్ నర్సింహ,మారుతి కాలనీ మాజీ అధ్యక్షులు పలుగుల మహేందర్,రమేష్, సుధాకర్, రమణ, మధుసూదన్ రెడ్డి ,శ్రీను,సంకర్,కర్ణాకర్,శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
సోమవారం సెప్టెంబర్ 8 2025

# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

- జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం
- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**కరపత్రం ప్రతినిధి భూపాలపల్లి, సెప్టెంబర్ 07:** జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం పాలక పక్షాలకు అమ్ముడుపోతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షాన ఉండాలే తప్ప పాలక పక్షం ఉండరాదని అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతుందని, ఈ వైఖరిని జర్నలిస్టులు సమిష్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా,జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా నేటికీ జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని

అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున తమ సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ , పంతాటి రవీందర్, పోలుమారి గోపాల్ సీనియర్ జర్నలిస్టు ఎండి సాదిక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్, అడ్ హక్ కమిటీ కన్వీనర్ రంజిత్, కో-కన్వీనర్ మురళీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడుగా బండారి రాజు(హెచ్ ఎం టీవీ), ఉపాధ్యక్షులుగా కటకం రాజు(ఆంధ్రప్రభ), నాగుల సంతోష్(విజయక్రాంతి), తోట చంద్రశేఖర్(విజన్ ఆంధ్ర), కార్యదర్శి మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవెనింగ్), సహాయ కార్యదర్శి పిల్లి రామలింగం(సీ2 తెలంగాణ), బాసాని రాజబాబు (ఐన్యూస్), కోశాధికారి గుర్రపు రాజేందర్(మనం), కార్యవర్గ సభ్యులు మైదం మహేష్, దేవేంద్ర చారి, సదాశివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గైని రమేష్(వార్త), పెంద్యాల రంజిత్(వీ6), నేషనల్ కౌన్సిల్ సభ్యులు పర్కాల సమ్మయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి బైరు మల్లయ్య

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్



**కరపత్రం ప్రతినిధి అందోలు**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య 5 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ బైరి మల్లయ్యతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ఆయన కల్లుగీత కార్మికుల హక్కుల పరిష్కారం కోసం పరితపించే వారన్నారు. గ్రామాలకు వెళ్లి కల్లుగీత కార్మికులను చైతన్య పరచడంలో ఎంతో కృషి చేశారన్నారు. దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి కష్టజీవుల తరపున నిలబడ్డ గొప్ప వ్యక్తి అని, స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంకా ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు.గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నందనములోని నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని కొరారు. లేనిపక్షంలో గీత కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్, నాయకులు దుర్గ గౌడ్, రాజు గౌడ్, రాములు గౌడ్, వీరేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్‌ను సెయిర్ పోర్టల్ ద్వారా ఇల్లందకుంట పోలీసులు ట్రేస్ చేశారు:



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట సెప్టెంబర్ 7**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఇల్లందకుంట: మొబైల్ ఫోన్ పోయిన సందర్భంలో సెయిర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా ఫోన్‌ను సులభంగా ట్రేస్ చేసుకోవచ్చని ఇల్లందకుంట పోలీసులు తెలిపారు. ఇటీవల నాగపూరి ప్రవీణ్ s మహేందర్ r/o సిరిసేడు అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ హనంకొండ లో పోయిందని ఇల్లందకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా సెయిర్ పోర్టల్ ద్వారా ఆ ఫోన్‌ను ట్రేస్ చేసి యజమానికి తిరిగి అందజేశారు.ఈ సందర్భంగా ఇల్లందకుంట ఎస్సై ఎస్సై క్రాంతి కుమార్ , ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోయినపుడు లేదా దొంగతనం జరిగినపుడు నేరుగా సెయిర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీనివల్ల ఫోన్‌ను త్వరితగతిన గుర్తించి తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు.





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 7.**
పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు , ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు.

చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు) , ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు , ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు మూడు విభాగాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం సోమవారం15-09-2025 రోజున కలెక్టరేట్ ఆడిటోరియం, కరీంనగర్ జరగనుంది. ఈ పోటీలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్, వివిధ పాటశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# లక్ష రూపాయలు పలికిన సంగారెడ్డి మహంకాళి లడ్డూ



**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
సంగారెడ్డి పట్టణంలోని శ్రీనగర్ పాత బస్టాండ్ మహంకాళి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం పాట భక్తుల మధ్య హోరాహోరీగా సాగింది. ఈ వేలంపాటలో భారీ ధర పలికి చివరకు లక్ష రూపాయలకు వినాయకుని లడ్డూను హెల్పింగ్ యాండ్స్ అసోసియేషన్ సభ్యులు అఖిల్ సొంతం చేసుకొన్నారు. మహంకాళి యూత్ శివ పంతులు అఖిల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువత సభ్యులు సూరజ్, చిన్న, శ్రీను, శ్యామ్, శ్రీకాంత్, లక్కీ, నాగరాజ్, సాయి, రాజ్, వంశీ, విజయ్, రోహిత్ ఉన్నారు.

# వైభవంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు






**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
వినాయక నవరాత్రి చివరి రోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు నియోజకవర్గాల పరిధిలోని పలు వినాయక మండపాలలో నిర్వహించిన భక్తి, సేవా కార్యక్రమాలలో భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామాల ప్రముఖులు, పెద్ద ఎత్తున యువకులు మహిళలు గణనాధుల శోభాయాత్రలలో పాల్గొని, నిమజ్జనోత్సవంలో భాగమయ్యారు. పూజించిన గణనాధులను ఆయా చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు గణపతి పప్పా మోరియా అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. జోగిపేట పట్టణంలో నీ పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూ ప్రసాదం రూ.71 వేలకు హైదరాబాద్ కొంపల్లి కి చెందిన యువకులు దక్కించుకోగా, భరత్ నగర్ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును పట్లోళ్ల సునోత్తంరెడ్డి రూ. 81111 వేలకు దక్కించుకున్నారు. సందర్భంగా వారిని చల్లంగా చూడాలంటూ వినాయకుని భక్తులు ఆశీర్వదించారు.

అనంతరం పలువురు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా భావాలను మరింతగా పెంపొందిస్తాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ పడగలను చోటు చేసుకోకుండా పోలీసులు సహారా కాశారు.

# మెదక్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**కరపత్రం ప్రతినిధి దినపత్రిక మెదక్ నర్సాపూర్**
ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం పూర్తయేలా పనులలో వేగం పెంచాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ను ఆదేశించారు..ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 05 కోట్ల రూపాయల వ్యయంతో ఇందిర మహిళా శక్తి భవనాన్ని నిర్మించుకుంటున్నామని పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణం పనులు పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేయాలని